# అశోకుడికి బౌద్ధమత దీక్ష ఇచ్చిన గురువు ఎవరు?

## మౌర్య యుగం

1. భారతదేశంలో అత్యధిక ప్రాంతాన్ని ఒకే పాలన కిందికి తీసుకొచ్చిన మొదటి పాలకులు ఎవరు?
ఎ) మౌర్యులు బి) నంద
సి) హర్యాంక డి) గుప్త

2. మౌర్య వంశ స్థాపకుడైన చంద్రగుప్త మౌర్యుడిని 'వ్రిహల, కులహీన'గా పేర్కొన్న గ్రంథం ఏది?
ఎ) పరిశిష్ట పర్వన్
బి) బృహత్కథా మంజరి
సి) ముద్రా రాక్షసం
డి) కథాసరిత్సాగర

3. కౌటిల్యుడు 1000 కార్షాపణాలకు చంద్రగుప్త మౌర్యుడిని కొని, తక్షశిలలో విద్యాభ్యాసం చేయించినట్లు తెలుపుతున్న సాహిత్యం ఏది?
ఎ) జైన సాహిత్యం బి) బౌద్ధ సాహిత్యం
సి) వైదిక సాహిత్యం
డి) పైవేవీ కావు

4. కిందివాటిలో సరైంది ఏది?
ఎ) చంద్రగుప్తుడు చివరి నందరాజు ధననందుడిని ఓడించి, మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు
బి) చంద్రగుప్తుడికి పర్వతకుడు అనే రాజు సహాయం చేసినట్లు పరిశిష్ట పర్వన్ అనే జైనగ్రంథం తెలుపుతోంది
సి) వాయవ్య భారత ఆధిపత్యం కోసం చంద్రగుప్తుడికి, మాసిడోనియా రాజు సెల్యూకస్ నికేటర్‌కు యుద్ధం జరిగింది
డి) పైవన్నీ

5. చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానానికి సెల్యూకస్ నికేటర్ రాయబారిగా పంపిన మెగస్తనీస్ రచించిన గ్రంథం?
ఎ) ఇండికా
బి) నేచురల్ హిస్టరీ
సి) పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ
డి) ది అనబేసిస్ ఆఫ్ అలెగ్జాండర్

6. పశ్చిమ ప్రాంతంలో సౌరాష్ట్ర వరకు చంద్రగుప్త మౌర్యుడి రాజ్యం విస్తరించినట్లు తెలుపుతున్న శాసనం ఏది?
ఎ) హాతిగుంఫా బి) జునాగఢ్
సి) అలహాబాద్ డి) విలస

7. జునాగఢ్ శాసనం ప్రకారం ఏ సౌరాష్ట్ర గవర్నర్ 'సుదర్శన తటాకం'ను నిర్మించారు?
ఎ) పుష్య గుప్తుడు
బి) బుధ గుప్తుడు
సి) తిష్య డి) ఇంద్ర కరణుడు

8. చంద్రగుప్త మౌర్యుడు సల్లేఖన వ్రతాన్ని ఏ ప్రాంతంలో ఆచరించాడు?
ఎ) సువర్ణగిరి
బి) శ్రావణ బెళగొళ
సి) పాటలీపుత్రం డి) వైశాలి

9. గ్రీకులు బిందుసారుడిని 'అమిత్ర ఘేట్స్' అని పేర్కొన్నారు. అంటే?
ఎ) అమిత ప్రేమ ఉన్నవాడు
బి) ఎన్నో విజయాలు సాధించినవాడు
సి) శత్రువులను భయంకరంగా నాశనం చేసినవాడు
డి) శత్రువులను క్షమించినవాడు

10. తక్షశిలలో తిరుగుబాటును అణిచివేయడానికి అశోకుడిని బిందుసారుడు పంపినట్లు తెలుపుతున్న ఆధారాలు ఏవి?
ఎ) దివ్య వదన గ్రంథం
బి) షిరికాఫ్ శాసనం సి) ఎ, బి
డి) పైవేవీ కావు

11. ప్రఖ్యాత అజీవక పండితుడు పింగళి వత్స ఏ మౌర్యపాలకుడి ఆస్థానంలో ఉండేవాడు?
ఎ) బిందుసారుడు బి) అశోకుడు
సి) కునాల డి) సంప్రతి

12. బిందుసారుడి వారసుల మధ్య వారసత్వ యుద్ధం జరిగిన కాలం?
ఎ) క్రీ.పూ. 270 – 260
బి) క్రీ.పూ. 273 – 269
సి) క్రీ.పూ. 267 – 265
డి) క్రీ.పూ. 265 – 260

13. అశోకుడి శాసనాలను జేమ్స్ ప్రిన్సెస్ చదివిన సంవత్సరం ఏది?
ఎ) 1837 బి) 1860
సి) 1875 డి) 1825

14. 'అశోక' పేరుతో కనుగొన్న మొదటి శాసనం ఏది?
ఎ) జౌళి శాసనం బి) దౌగడ
సి) మస్కి డి) ఉడెగొళం

15. మౌర్యుల కాలంలో గూఢచారులుగా ఎవరిని నియమించేవారు?
ఎ) వేశ్యలు బి) వితంతువులు
సి) అనాథ బాలలు
డి) పైవారందరినీ

16. పురాణాలు అశోకుడిని ఏమని పేర్కొన్నాయి?
ఎ) ప్రియదర్శి
బి) దేవానాంప్రియ
సి) అశోకవర్ధన డి) పైవేవీ కావు

17. అశోకుడు రాజు కాక ముందు ఏ ప్రాంతానికి రాజ ప్రతినిధిగా పనిచేశాడు?
ఎ) ఉజ్జయినీ బి) తక్షశిల
సి) గాంధార డి) కళింగ

18. అశోకుడు తన సోదరుల్లో తిస్యను తప్ప మిగిలిన 99 మందిని హతమార్చి రాజ్యాన్ని ఆక్రమించినట్లు తెలుపుతున్న గ్రంథం?
ఎ) దీప వంశ బి) మహా వంశ
సి) ఘట వంశ
డి) టిబెట్ చరిత్ర

19. శాసనాల్లో (అలహాబాద్ స్తంభ శాసనం) అశోకుడి భార్యగా ఎవరిని పేర్కొన్నారు?
ఎ) కారువాకి బి) అసంధి మిత్ర
సి) తిస్యరక్షిత
డి) విదిశ మహాదేవి

20. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) అశోకుని జీవితం మలుపుతిప్పిన సంఘటన కళింగయుద్ధం (క్రీ.పూ. 262 – 261)
బి) అశోకుడు రాజ్యానికి వచ్చిన 8 ఏళ్ల తర్వాత కళింగయుద్ధం చేసినట్లు 13వ శిలా శాసనం తెలుపుతోంది
సి) కళింగయుద్ధ పరిణామాలకు చలించి అశోకుడు బౌద్ధ మతం స్వీకరించినట్లు బబ్రూ శాసనం తెలుపుతోంది
డి) పైవన్నీ

21. అశోకుడికి బౌద్ధమత దీక్ష ఇచ్చిన గురువు?
ఎ) ఉప గుప్తుడు
బి) సింహళ గ్రంథాల ప్రకారం నిగ్రధ
సి) ఎ, బి డి) ఎవరూ కాదు

22. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతంలో అశోకుడి పెద్ద శిలాశాసనం లభించింది?
ఎ) ఎర్రగుడి బి) రేణిగుంట
సి) బేతంచర్ల డి) మందపల్లి

23. అశోకుడు ప్రజల్ని తన కన్నబిడ్డలుగా భావించినట్లు తెలుపుతున్న శాసనం?
ఎ) ధౌళి బి) జౌగడ
సి) ఎ, బి డి) పైవేవీకావు

24. ద్వి భాషల్లో ఉన్న అశోకుడి శాసనం ఏది?
ఎ) కాందహార్ బి) బైరట్
సి) కల్సి డి) అలహాబాద్

25. అశోకుడు బుద్ధుడి జన్మస్థలం సందర్శించి ఆ గ్రామ ప్రజలకు పన్ను మినహాయింపు ఇచ్చినట్లు తెలుపుతున్న శాసనం ఏది?
ఎ) రాంపూర్వ బి) రుమ్మిందై
సి) కౌశాంబి డి) మన్‌షేరా

26. అశోకుడి శాసనాలను తరలించిన వ్యక్తులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
గ్రూప్ – ఎ
1. అలహాబాద్ శాసనం
2. తోప్రా, మీరట్ శాసనాలు
3. బైరట్ శాసనం

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

గ్రూప్ – బి
a. అక్బర్
b. ఫిరోజ్ షా తుగ్లక్
c. కన్నింగ్ హామ్
ఎ) 1-a, 2-b, 3-c
బి) 1-c, 2-b, 3-a
సి) 1-b, 2-a, 3-c
డి) 1-a, 2-c, 3-b

27. అశోకుడి శాసనాలు ఎక్కువగా బ్రాహ్మీలిపిలో ఉన్నాయి. అయితే ఖరోష్టి లిపిలో ఉన్న శాసనం ఏది?
ఎ) మన్‌షేరా బి) షాబాజ్ గిరి
సి) ఎ, బి డి) ఏదీకాదు

28. అశోకుడు 250 రాత్రులు బౌద్ధ సంఘంలో గడిపినట్లు తెలుపుతున్న శాసనం?
ఎ) ఎర్రగుడి బి) మస్కి
సి) ఎ, బి డి) ఏదీకాదు

29. జతపరచండి.
గ్రూప్ – ఎ
1. యజ్ఞాలు, జంతుబలుల నిషేధం
2. ధర్మ మహామాత్యుల నియామకం
3. బోధివృక్షం సందర్శన
4. పరమత సహనం
5. కళింగయుద్ధం, సమకాలీన రాజులు
గ్రూప్ – బి
a. మొదటి శిలాశాసనం
b. ఐదో శిలాశాసనం
c. ఎనిమిదో శిలా శాసనం
d. 7, 12వ శిలాశాసనాలు
e. 13వ శిలాశాసనం
ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-c, 2-e, 3-b, 4-d, 5-a
డి) 1-b, 2-e, 3-a, 4-d, 5-c

30. కింది వాటిలో అశోకుడు నిర్వహించిన బౌద్ధ సంగీతి ఏది?
ఎ) మొదటి సంగీతి
బి) రెండో సంగీతి
సి) మూడో సంగీతి
డి) నాలుగో సంగీతి

31. అశోకుడు వివిధ ప్రాంతాలకు పంపిన ప్రచారకులు, ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
గ్రూప్ – ఎ
1. శ్రీలంక
2. హిమాలయప్రాంతం
3. సువర్ణభూమి (బర్మా)
4. కశ్మీర్, గాంధార
5. మహిష మండలం
గ్రూప్ – బి
a. మహేంద్ర, సంఘమిత్ర
b. మజ్జిహిమ
c. సోనా, ఉత్తర
d. మజ్ హంతిక
e. మహాదేవుడు
ఎ) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
బి) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
సి) 1-c, 2-e, 3-b, 4-d, 5-a
డి) 1-b, 2-e, 3-a, 4-d, 5-c

32. అశోకుడి తర్వాతి పాలకులు ఎవరు?
ఎ) తూర్పు ప్రాంతం – దశరథుడు



బి) పశ్చిమ ప్రాంతం– కునాల
సి) ఎ, బి డి) పైవేవీ కావు

33. కింది వారిలో కశ్మీర్ చరిత్రలో ప్రముఖ స్థానం కలిగిన అశోకుడి కుమారుడు ఎవరు?
ఎ) కునాల బి) సంప్రతి
సి) మహేంద్ర డి) జలుక

34. మౌర్య వంశ చివరి పాలకుడు ఎవరు?
ఎ) బృహద్రధుడు బి) దశరథుడు
సి) సంప్రతి డి) కునాల

35. మౌర్యుల పాలనను అంతం చేసి శుంగ వంశాన్ని స్థాపించింది ఎవరు?
ఎ) అగ్నిమిత్ర శుంగ
బి) పుష్యమిత్ర శుంగ
సి) దేవభూతి డి) వసుమిత్ర

36. మౌర్యవంశ పతనం గురించి తెలుపుతున్న లిఖిత ఆధారాలు ఏవి?
ఎ) హర్ష చరిత్ర బి) విష్ణు పురాణం
సి) ఎ, బి డి) పైవేవీ కావు

37. మౌర్యుల పాలన ఎన్నేళ్లు కొనసాగింది?
ఎ) 150 బి) 137 సి) 100 డి) 400

38. మౌర్యుల పాలనను తెలుపుతున్న ముఖ్య ఆధారం?
ఎ) కౌటిల్యుడు – అర్థశాస్త్రం
బి) మెగస్తనీస్ – ఇండికా
సి) ఎ, బి డి) పైవేవీ కావు

39. కింది వాటిలో కౌటిల్యుడు పేర్కొన్న సప్తాంగాలకు చెందినవి?
ఎ) రాజు, రాజ్యం బి) మంత్రి, దుర్గం
సి) దండం, మిత్రరాజ్యం, కోశం
డి) పైవన్నీ

40. కింది వాటిలో అశోకుడి ఏ శాసనం మంత్రి పరిషత్ గురించి వివరిస్తోంది?
ఎ) మూడో శిలాశాసనం
బి) ఆరో శిలాశాసనం
సి) ఎ, బి డి) పైవన్నీ

41. మౌర్యుల కాలంలో ముఖ్య విభాగాలు, అధిపతులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
గ్రూప్ – ఎ
1. సీతాధ్యక్షుడు
2. అకరాధ్యక్షుడు
3. లక్షణాధ్యక్షుడు
4. పోతువాధ్యక్షుడు
5. గణికాధ్యక్షుడు
గ్రూప్ – బి
a. రాజు భూముల నిర్వహణ
b. గనులు
c. టంకశాల
d. తూనికలు, కొలతలు
e. వేశ్యలు
ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-b, 2-e, 3-d, 4-c, 5-a
డి) 1-c, 2-a, 3-d, 4-e, 5-b

42. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సమాహర్త – పన్నులు వసూలు చేసే అధికారి
బి) సన్నిదాత – ప్రభుత్వ ఆదాయాన్ని భద్రపరచే అధికారి
సి) తీర్థులు – మంత్రి పరిషత్ ఉపాధ్యక్షుడు
డి) పైవన్నీ

43. మౌర్యుల కాలంలో ఇతీజ్హ మహామాత్రులు ఏ శాఖను పర్యవేక్షించేవారు?
ఎ) రహదారుల పర్యవేక్షణ
బి) స్త్రీల సంక్షేమం
సి) వృద్ధుల సంక్షేమం
డి) ధమ్మ ప్రచారం

44. మౌర్యుల నగరపాలనను విపులంగా వివరించిన గ్రంథం?
ఎ) ఇండికా
బి) అర్థశాస్త్రం సి) కథావత్తు
డి) విష్ణుపురాణం

45. మౌర్యుల సామ్రాజ్యంలో ప్రధాన భాగాలు, రాజధానులను జతపరచండి.
గ్రూప్ – ఎ
1. మౌర్య సామ్రాజ్యం
2. ఉత్తరాపథం
3. పశ్చిమ పథం (అవంతి)
4. ప్రాచ్య పథం (కళింగ)
5. దక్షిణా పథం
గ్రూప్ – బి
a. పాటలీపుత్రం
b. తక్షశిల
c. ఉజ్జయినీ
d. తొసలి
e. సువర్ణగిరి
ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-c, 2-e, 3-b, 4-a, 5-d
డి) 1-b, 2-e, 3-d, 4-c, 5-a

46. పాటలీపుత్రం ఏ నదుల సంగమ ప్రాంతంలో ఉంది?
ఎ) సోన్, గండక్ బి) గంగా, సోన్
సి) ఘాగ్రా, గండక్ డి) గంగా, ఘాగ్రా

47. మౌర్యుల పాలనా విభాగాలు, అధికారులకు సంబంధించి కింది వాటిలో సరైంది?
ఎ) జనపథం– యువరాజు
బి) ఆహారం – ప్రాదేశకుడు, రజ్జుక
సి) విషయం– స్థానిక, గోప
డి) పైవన్నీ

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1) ఎ; | 2) సి; | 3) బి; | 4) డి; |
| 5) ఎ; | 6) బి; | 7) ఎ; | 8) బి; |
| 9) సి; | 10) సి; | 11) ఎ; | 12) బి; |
| 13) ఎ; | 14) సి; | 15) డి; | 16) సి; |
| 17) ఎ; | 18) బి; | 19) ఎ; | 20) డి; |
| 21) సి; | 22) ఎ; | 23) సి; | 24) ఎ; |
| 25) బి; | 26) ఎ; | 27) సి; | 28) సి; |
| 29) ఎ; | 30) సి; | 31) బి; | 32) సి; |
| 33) డి; | 34) ఎ; | 35) బి; | 36) సి; |
| 37) బి; | 38) సి; | 39) డి; | 40) సి. |
| 41) ఎ; | 42) డి; | 43) బి; | 44) ఎ; |
| 45) ఎ; | 46) బి; | 47) డి. | |